## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

పాఠకుల్లో ఆసక్తిని రేకెత్తించే విధంగా, ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మొదలైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు మండల నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 65 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 11 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00




# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

**- రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల**
**- సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 10 : సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని

2లో



# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

**- మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటి సిఎం**
**- హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క**


(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 10 : హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ. 10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు.

2లో

# బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి


**- బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 10 : బీసీ రిజర్వేషన్ల అంశంలో అసల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని

2లో



# డిజిపి ఎదుట మావోయిస్టుల లొంగుబాటు

**- ముగ్గురు కీలక నేతలు లొంగినట్లు వెల్లడి**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 10 : తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. కుంకటి వెంకట య్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోనీ (ఛత్తీస్‌గఢ్) మావోయిస్టు పార్టీ నుంచి బయటికొచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై.. అదే ఏడాది అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీపీ వివరాలు వెల్లడించారు. పిడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి 35 ఏళ్లపాటు వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకుని.. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగరం మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటరాజు(45) .. 11 ఏళ్ల వయసులోనే విప్లవగీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు

2లో

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

**- మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే**
**- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడికి గిఫ్ట్‌గా ఇస్తాం**
**- పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 10 : బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి.

2లో

# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

**- 5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు**
**- భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 10 : హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ. 750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు.

2లో

# కొట్లాడడమే జాగృతి లక్ష్యం

**- ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం**
**- జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు**



(ఆకాంక్ష న్యూస్)


హైదరాబాద్, అక్టోబర్ 10 : జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ. 2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిం దంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. అడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలం టూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు

2లో

# పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు అద్భుతం

**- నందగోకులం కొత్త ఎక్స్‌పీరియన్స్**
**- లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం**
**- సేవ్ ద బుల్ నినాదం ఆకట్టుకుంది**
**- విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభం**
**- నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు నాయుడు**

(ఆకాంక్ష న్యూస్)



నెల్లూరు,అక్టోబర్ 10 : సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజం రుణం తీర్చుకోవాలని అన్నారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ నేపథ్యంలో నందగోకులం లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అనంతరం విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను సందర్శించారు. అలాగే.. విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. నందగోకులంలో పశువుల పరిరక్షణ, లైఫ్ స్కూల్,

2లో

# బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

**- ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల**



(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, అక్టోబర్ 10 : బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర్ఖంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపిం

2లో







# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు.

# మానసిక ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం




**- సమష్టి భాగస్వామ్యంతో ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులేద్దాం**

**- టెలీ మానస్ ద్వారా అత్యంత నాణ్యమైన మానసిక ఆరోగ్య సేవలు**

**- మానసిక ఆరోగ్య రంగంలో ఇండ్లాస్ సేవలు ప్రశంససనీయం**

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్**

ఎన్‌టీఆర్ జిల్లా, అక్టోబర్ 10 : మానసికంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దామని.. దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మానసిక ఆరోగ్యానికి భరోసా కల్పించే వివిధ కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు అందిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ' అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మంత్రివర్యులు.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులతో కలిసి 'మెంటల్ హెల్త్ వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లతో ప్రజల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 97 కోట్ల మంది వివిధ రకాల మానసిక రుగ్మతలకు గురైనట్లు వెల్లడించారు. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు ఏటా ట్రిలియన్ డాలర్లు మేర నష్టం వాటిల్లుతోందన్నారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యల బారినపడుతున్నారని.. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యాంటీనటల్ యాంగ్జైటీ డిజార్డర్‌కు 14-24 శాతం మంది గురవుతున్నట్లు తెలిపారు. మానసిక రుగ్మతలు, ఒత్తిళ్ల వల్ల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయన్నారు. సమాజానికి వెలకట్టలేని వైద్యసేవలందిస్తున్న మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత వుందని, ఆ కొరత తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని.. ఇండ్లాస్ హాస్పిటల్‌లో క్లినికల్ సైకాలజీ కోర్సులు ప్రారంభమైనట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**టెలీ మానస్‌తో మానసిక ఆరోగ్య సేవలు:**

ఏ రాష్ట్రంలో లేని విధంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో టెలీ మానస్ ద్వారా మానసిక ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతి జిల్లాలోనూ మెంటల్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. దేశ వ్యాప్తంగా 27 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఇస్తే మన రాష్ట్రానికి ఒక కేంద్రం వచ్చిందని, విశాఖపట్నంలోని ప్రభుత్వ మానసిక వైద్యశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అప్‌గ్రేడ్ అయిందన్నారు. మానసిక ఆరోగ్య రంగంలో నిపుణుల కొరత తీర్చేందుకు కోర్సులు, ప్రవేశాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సకాలంలో మానసిక రుగ్మతలను గుర్తించి.. సరైన చికిత్స అందించడం ముఖ్యమని, ఈ దిశగా సమష్టి కృషి, భాగస్వామ్యం అవసరమని, మానసిక వైద్య రంగంలో డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి చేస్తున్న కృషిని అభినందిస్తున్నామని, ఆయన అనుభవాన్ని, సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర సాకారానికి ఆరోగ్యాంధ్ర కీలకమని, ప్రజలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలు మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడే యోగాపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహించిందని తెలిపారు. సదస్సుకు అధ్యక్షత వహించిన డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఇండ్లాస్ డైరెక్టర్ డా. విశాల్.. ప్రజల్లో మానసిక సమస్యలు పెరుగుతుండటానికి కారణాలు, వాటిని ఎదుర్కొంటూ ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తాము ఈ రంగంలో ప్రామాణిక వైద్య సేవలు అందించే దిశగా ముందడుగు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. వి.రాధికారెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. శ్రీహరిరావు, లండన్‌కు చెందిన ప్రముఖ ఈఎన్‌టీ సర్జన్ డా. కృష్ణారెడ్డి, కంటి వైద్య నిపుణులు డా. ఇండ్ల స్వప్న, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐఎంఏ - విజయవాడ అధ్యక్షులు డా. హనుమయ్య, పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు అద్భుతం

మొదటిపేజీ తరువాయి

ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించడం తనకు కొత్త ఎక్స్‌పీరియన్స్ అని చంద్రబాబు తెలిపారు. బొగ్గు, నీరు, సోలార్, గాలితో విద్యుత్ ఉత్పత్తి కాగా.. ప్రస్తుతం ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి చేయడం ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంటుం దన్న సీఎం.. అందులో ఏపీ నెంబర్ వన్‌గా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల అంశా న్నీ సీఎం ప్రస్తావించారు. విశ్వసముద్ర ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషం గా ఉంది. వినూత్న ప్రయో గాలతో మూడు ప్రాజెక్టులను నెలకొల్పారు. మన రాష్ట్రంలో ఒంగోలు జాతి ఎద్దులు కనుమరుగయ్యాయి. కానీ, బ్రెజిల్‌లో ఒంగోలు జాతి బ్రీడ్‌ను ప్రపంచానికి అందిం చే పరిస్థితికొచ్చారు. 'నందగోకులం -సేవ్ ది బుల్' కార్యక్రమం చాలా విశిష్టమైనది. పేద విద్యా ర్థులను తీసుకొచ్చి నంద గోకులం-లైఫ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నారు. సాధారణ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం అన్నారు. 15,000 టన్నుల ధాన్యం నూకలతో ఇథనాలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా రైతులకి ఆదాయం పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి పరిరక్షణకి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలని అందిపుచ్చుకున్నారని చెప్పారు. ఎద్దులతో విద్యుత్తు ఉత్పత్తి చేయడం ఎక్కడా లేదని చెప్పారు. పవర్ ఆఫ్ బుల్స్ చాటుతూ.. 5 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారని చంద్రబాబు వివరించారు. నందగోకులం సేవ్ ది బుల్ అనే నినాదం ఎంతో విశిష్టమైందని చంద్రబాబు గుర్తు చేశారు. నందగోకులం లైఫ్ స్కూల్లో పేద పిల్లలకి చదువులు చెబుతున్నారని చెప్పారు. సామాన్య పిల్లలని అనితరసాధ్య వ్యక్తులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. సమాజం వల్ల పైకొచ్చిన వారు సమాజానికి డబ్బు ఇవ్వడం కాదు. పిల్లలకి అన్ని సదుపాయాలు కల్పించి, బెస్ట్ సిటిజన్స్‌లా తయారు చేయాలని ఆయన సూచించారు. చింతా శశిధర్ ఫౌండేషన్ ది బెస్ట్ స్కూల్ నడుపుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. దగదర్తిలో ఎయిర్ పోర్టు, కృష్ణపట్నంకి సీ పోర్టు, నేషనల్ హైవే, రైల్వే కనెక్టవిటీలు వస్తాయని స్పష్టం చేశారు. 2047లో ప్రపంచంలోనే మనదేశం ఒక శక్తిగా ఎదగబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అందులో మన ఏపీ మరింత శక్తిగా ఎదుగుతుందని వివరించారు. విశాఖలో రూ.87వేల కోట్లతో ఆర్టిఫిషియల్ సెంటర్ రాబోతుందని చెప్పారు. పేదలని బయటకి తీసుకువచ్చే బాధ్యత అందరూ తీసుకోవాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

మొదటిపేజీ తరువాయి

సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

# వ్యక్తి వద్ద బంగారం తస్కరణ-నిందితులను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

(ఆకాంక్ష న్యూస్)

భద్రాద్రి-కొత్తగూడెం, అక్టోబర్10: మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తిని అద్దె ఆటోలో తీసుకెళ్లి మార్గమధ్యంలో అతని వద్ద ఉన్న బంగారపు ఉంగరాలను తస్కరించిన వ్యక్తులను శుక్రవారం భద్రాద్రి జిల్లా కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడంతోపాటు వారి వద్ద నుంచి బంగారం రికవరీ చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచారు. ప్రాథమిక వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 3న మద్యం మత్తులో పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఉన్న నర్సయ్య అనే వ్యక్తిని సబ్బరపు ప్రవీణ్, సబ్బరపు వరుణ్ అనే ఇద్దరు వ్యక్తులు ఒక కిరాయి ఆటోని ఆపి ఇంటి వద్ద దింపాలని ఆటోలో ఎక్కించుకొని బయలుదేరారు. మార్గమధ్యంలో రామవరం బ్రిడ్జి వద్ద అతన్ని ఆటోలో నుంచి దించి ఆటో వెళ్ళిపోయాక నరసయ్య వేలుకి ఉన్న రెండు బంగారు ఉంగరాలు తస్కరించి పారిపోయారు. వారిపై కేసు నమోదు కాగానే శుక్రవారం వారిని పట్టుకుని వారి వద్ద నుండి దొంగిలించిన రెండు బంగారు ఉంగరాలని స్వాధీన పరచుకుని నిందితులని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరు పరచినట్లు వన్ టౌన్ సీఐ కరుణాకర్ వెల్లడించారు.

# కొట్లాడడమే జాగృతి లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదా మని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుం ట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

# డిజిపి ఎదుట మావోయిస్టుల లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి

ఉద్యమంలో చేరారు. 1993లో నర్సంపేట దళంలో రిక్రూట్ అయి రాష్ట్రస్థాయి కమిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపును అందుకుని అతని భార్య తోడెం గంగతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇటీవల కాలంలో 403 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారని డీజీపీ తెలిపారు.

# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

మొదటిపేజీ తరువాయి

అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది

# బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

చాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

# బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.

# ఎసిబి దూకుడుతో ఉద్యోగుల పరేషాన్

మొదటిపేజీ తరువాయి

తీసుకుంటుండగా ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్-2 అధికారుల చేతిలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. సింగిల్ ఫేజ్ మీటర్ నుంచి త్రీ ఫేజ్ మీటర్ అప్‌గ్రేడ్ కోసం ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేశాడు సుధాకర్ రెడ్డి. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. పక్కా ప్లాన్ ప్రకారం.. ఫిర్యాదు దారు నుంచి లంచం స్వీకరించిన వెంటనే ఏసీబీ అధికారులు నగదు స్వాధీనం చేసుకున్నారు. భూమిరెడ్డి సుధాకర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అలాగే శుక్రవారం ఉదయం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో ఇందిరమ్మ బిల్లు శాంక్షన్ కోసం పంచాయతీ సెక్రటరీ అనిల్ 10 వేలు డిమాండ్ చేశాడు. మధురానగర్‌లో ఉండే శ్రీకాంత్ నుంచి 10 వేల రూపాయలు పంచాయతీ సెక్రటరీ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గురువారం నల్గొండ జిల్లాలో కూడా ఏసీబీ రైడ్స్‌లో ఏకంగా తహసీల్దార్ దొరికిపోయాడు. భూమిని మ్యుటేషన్ చేసేందుకు రూ. 10 లక్షలు డిమాండ్ చేసి.. మొదటి విడత కింద రూ. 2 లక్షలు తీసుకున్న నల్గొండ జిల్లా చిట్యాల తహసీల్దార్ కృష్ణను ఏసీబీ ఆఫీసర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సంగతి తెలిసిందే.

# ధర్నా చేసిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం

మొదటిపేజీ తరువాయి

విచారణ చేపట్టిన జాతీయ మానవ హక్కుల కమిషన్ పోలీసులపై చర్యలు తీసుకుంది. సాయి సిద్దుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ఎస్పీకి మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ సంఘటనపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెల్లడించింది.



# తపాలా సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### - పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ బి. నంద

పెద్దపల్లి(ఆకాంక్ష) : గ్రామీణ ప్రజలు తపాలా శాఖ అందిస్తున్న వివిధ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ బి. నంద సూచించారు. పట్టణ పోస్టాఫీసుల్లో అందించే అన్ని రకాల సేవలు ఇప్పుడు గ్రామాల్లోని బ్రాంచ్ పోస్టాఫీసుల్లో కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్పీడ్ పోస్ట్, పార్సెల్ సేవలు, సేవింగ్ బ్యాంక్ ఖాతాలు, భీమా పథకాలు వంటి ముఖ్యమైన సేవలను తమ గ్రామంలోని స్థానిక పోస్టాఫీస్ ద్వారా పొందవచ్చని ఆయన వివరించారు. ప్రజలు పట్టణాలకు వెళ్లి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా తమ గ్రామ బ్రాంచ్ ఆఫీస్‌లను వినియోగించుకోవాలని సూచించారు.తపాలా శాఖ ఆధునీకరణ దిశగా అడుగులు వేస్తూ, గ్రామీణ స్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే దిశగా కృషి చేస్తున్నామని సూపరింటెండెంట్ నంద పేర్కొన్నారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోస్టల్ సేవల ప్రయోజనాలను పొందాలని ఆయన కోరారు.

# మున్నూరు కాపు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం..!



రామగిరి,అక్టోబర్10(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలోని సాయిరాం గార్డెన్ లో శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి సభ్యత్వాన్ని కుడిది చలంకి ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామీ, జిల్లా నాయకులు జడల సురేందర్ లు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో మున్నూరు కాపు సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు సంఘం సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో కుల బాంధవులందరూ తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లెల కిరణ్, తోట చంద్రయ్య,మైదం కుమార్, చిందం రమేష్ ,రొడ్డ శ్రీనివాస్, రౌతు శివ, తోట శంకర్, కాశెట్టి తిరుపతి, పుప్పాల గట్టయ్య, కొప్పుల సునీల్, కొమ్ము నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మంథని కాటారం ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మంథని (ఆకాంక్ష) : మంథని మండలం నాగేపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు.నాగేపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సమ్మయ్య 38 సం"లు, మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుడు వ్యవసాయంతో పాటు,గీత కార్మికుడిగా పని చేసుకుంటూ జీవనాన్ని కోనసాగిస్తున్నాడు. మృతుడు తల్లి సంవత్సరికం కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనంపై నాగేపల్లి నుంచి అడవి సోమన్ పల్లి గ్రామం వైపు వెళ్తుండగా కాటారం నుండి మంథని వైపు వస్తున్న బోలేరో వాహనం బైక్ ను వేగంతో ఢీ కొట్టడంతో ఘటన స్థలీ లోనే సమ్మయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటనను గమనించిన వాహనదారులు అంబులెన్సు కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుడిని ఆసుపత్రి కి తరలించారు.ఈ సంఘటనతో నాగేపెల్లి గ్రామంలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.మంథని పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీసీ సంఘం నాయకులు



మంథని (ఆకాంక్ష) : నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనం కోసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని బీసీ సంఘంల నాయకులు మంథని అంబేద్కర్ చౌరస్తాలో శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంథని నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవ సోదరులు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాయమల్లు, మంథని సీనియర్ నాయకులు మంథని వేణుగోపాల్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మంథని నియోజకవర్గంలో బీసీ సంఘాలకు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆలోచన విధానంతోనే ప్రతి ఒక్క సంఘా భవనం కోసం సుమారుగా 10 నుండి 15 లక్షల వరకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎ కార్యక్రమమైనా చాలా పెద్ద ఎత్తున ఫంక్షన్ హాల్ లోనే గౌరవంగా జరుపుకోవాలని ఆలోచన విధానంతోనే బీసీ సంఘాలకు నాయి బ్రాహ్మణ సేవా సంఘంకు 20 లక్షల రూపాయలు సాంక్షన్ చేయించడం జరిగిందని అన్నారు. నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనం నిర్మించుకొని కమ్యూనిటీ హాల్ ను అన్ని రకాలుగా మా నాయి బ్రాహ్మణ సేవ సంఘంకు ఉపయోగపడే విధంగా చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇచ్చిన మాట ప్రకారం ఎక్కడ ఏ అభివృద్ధి విషయంలోనైనా కూడా ముందు ఉండే మన ప్రియతమ నాయకుడు శ్రీధర్ బాబు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయి బ్రాహ్మణ సేవ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో మంథని రామ్ చందర్, విష్ణుభక్తుల రఘు, మంథని రమేష్, మంథని సతీష్, విష్ణు భక్తుల భాను, మంథని లక్ష్మణ్, మంథని సాగర్, మంథని శ్రీనివాస్, మంథని కిషన్, మంథని సదాశివ్, మంథని సది, సమ్మెట చంద్రశేఖర్, మంథని సాయికుమార్, మంథని సూరి, మంథని ప్రదీప్, అడ్డూరి సాయి కిరణ్, అడ్డూరి చరణ్, మంథని వంశీ, వొల్లాది లక్ష్మణ్, విష్ణు భక్తుల శరత్, సిలువేరు సతీష్, మరియు క, గోటికార్ కిషన్, ఊదరి శంకర్, రవితేజ గౌడ్, ఆరెల్లి కిరణ్ గౌడ్, అజీం ఖాన్, దోరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నా కుటుంబాన్ని బీజేపీ పార్టీ కాపాడాలి

### - "నా చావుకి కారణం రుద్ర భట్ల సంతోష్, గాలి మధు, చింతకింది కమల" - తప్పుడు కేసులు పెట్టించి నా పరువు ప్రతిష్టను దెబ్బతీశారు - బీజేపీ మండల అధ్యక్షుడు ఆత్మహత్య

మంచిర్యాల(ఆకాంక్ష) : మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి మండలంలో రాజకీయ వాతావరణాన్ని కుదిపేసే ఘటన చోటు చేసుకుంది. వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ఏట మధూకర్ (42) తెల్లవారుజామున చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనతో మండలమంతా షాక్‌కు గురైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మధూకర్ షర్ట్ జేబులో లభ్యమైన సూసైడ్ నోట్‌లోని వివరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. "నా చావుకి కారణం రుద్ర భట్ల సంతోష్, గాలి మధు, చింతకింది కమల. వీరు నాపైన రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టించి నా పరువు ప్రతిష్టను దెబ్బతీశారు. నేను ఏ తప్పు చేయలేదు. అలాంటి క్యారక్టర్ నాది కాదు. నా కుటుంబాన్ని బీజేపీ పార్టీ కాపాడాలి. వేమనపల్లి ప్రజలారా, మన మండలంలో కుల రాజకీయాలు జరుగుతున్నాయి. దుర్గం శివరాం, ఇప్పుడు నేను బలి కావాల్సిందేనా? అగ్రవర్ణ పాలకులకు బుద్ధి చెప్పండి. భారత్ మాతాకీ జై," అని మధూకర్ తన చివరి లేఖలో పేర్కొన్నాడు.సూసైడ్ నోట్‌లోని ఈ మాటలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. మధూకర్ ఆత్మహత్యకు కేవలం రాజకీయ ఒత్తిడే కారణమని ఆయన సహచరులు చెబుతున్నారు. గత పది రోజుల క్రితం ఏట మధూకర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో ఆయన తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు సమాచారం. ఆ కేసుతోనే నిరాశకు లోనై ఈ ఘోర నిర్ణయం తీసుకున్నారని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై బీజేపీ జిల్లా నేతలు తీవ్రంగా స్పందించారు. మధూకర్‌పై పెట్టిన తప్పుడు కేసు వెనుక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతులు ఉన్నాయని వారు ఆరోపించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ..మధూకర్ నిజాయితీగల నాయకుడు. ఆయనను రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కుట్ర పన్నారు. ఆయన సూసైడ్ నోట్ ఆధారంగా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎస్సై నిర్లక్ష్యం కూడా ఈ ఘటనకు కారణమని బీజేపీ నేతలు ఆరోపిస్తూ ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆత్మహత్య జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు వేమనపల్లి చేరుకున్నారు. మధూకర్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు కన్నీరు మున్నీరయ్యారు.తరువాత మధూకర్ ఆత్మహత్యపై నిరసనగా బీజేపీ కార్యకర్తలు నీల్వాయి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.మధూకర్‌కి న్యాయం చేయాలని తప్పుడు కేసులు పెట్టిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే కుల రాజకీయాలకు చెక్ పెట్టాలి అంటూ నినాదాలు చేశారు. బీజేపీ మహిళా మోర్చా నేతలు కూడా ఈ నిరసనలో పాల్గొని ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.మరోవైపు స్థానిక ప్రజలు ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మధూకర్ మంచి వ్యక్తి, అందరితో మమేకమయ్యే స్వభావం ఉన్నాడు. అతను ఇలాంటి పని చేస్తాడని ఊహించలేము. రాజకీయ కక్షలు ప్రాణాలను బలితీస్తున్నాయని గ్రామస్థులు అన్నారు.వేమనపల్లి మండలంలో గత కొంతకాలంగా కుల ఆధారిత రాజకీయాలు పెరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మధూకర్ లేఖలో కూడా ఈ అంశం ప్రస్తావించబడింది. ఆయన మన మండలంలో కుల రాజకీయాలు నడుస్తున్నాయి. ఎవరో ఒకరు బలి కావల్సిందేనా? అని ప్రశ్నించిన తీరు స్థానిక రాజకీయాలపై పెద్ద చర్చకు దారితీసింది.మధూకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మంచిర్యాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు మధూకర్ మృతదేహం పక్కన విలపిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. ఆయనకు ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు. కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు పరామర్శించారు.బీజేపీ రాష్ట్ర నాయకులు ఈ సంఘటనపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.మధూకర్ బలిదానం వృథా కావద్దు. ఆయనకు న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగిస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకటించారు.మరోవైపు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మధూకర్ రాసిన సూసైడ్ నోట్‌ను ఆధారంగా తీసుకుని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని విచారించనున్నారు. ఈ ఘటనపై జిల్లా రాజకీయ వాతావరణం కుదిపేసేలా మారింది.మధూకర్ ఆత్మహత్యతో వేమనపల్లి ప్రజల హృదయాల్లో బాధ, ఆవేదన అలుముకుంది. రాజకీయ కక్షల పేరుతో మరో ప్రాణం బలికావడం అందరినీ కలచివేసింది. భారత్ మాతాకీ జై" అంటూ తన చివరి మాటలతో ముగించిన మధూకర్ లేఖ ఇప్పుడు ప్రజల కళ్లలో నీళ్లు తెప్పిస్తోంది. వేమనపల్లి రాజకీయాలు మరోసారి దుఃఖ ఛాయల్లో మునిగిపోయాయి. ఏట మధూకర్ మరణం జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి అమానుషం

### - అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా నాయకుడు అంబాల కుమార్ ఖండన



ఓదెల, అక్టోబర్ 10 (ఆకాంక్ష): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై న్యాయవాది రాకేష్ కిషోర్ చేసిన దాడిని అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా నాయకుడు అంబాల కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే అమానుష చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబాల కుమార్ మాట్లాడుతూ..సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్‌పై పాదరక్ష విసరడం కేవలం వ్యక్తిగత దాడి కాదు, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపైన, రాజ్యాంగ పునాదులపైన జరిగిన దాడి అని అన్నారు. ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని, సంస్కృతిని పేరుగా పెట్టుకొని సంఘ్ పరివార్ ఈ విధమైన వ్యక్తులను పెంచిపోషిస్తోందని ఆరోపించారు.సనాతన ధర్మం పేరుతో ముసుగులో ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ మద్దతు దారుడు రాకేష్ కిషోర్ చేసిన ఈ చర్య ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ. జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే తీర్పులు ఇచ్చారు. ఆయనపై జరుగుతున్న దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం మాత్రమే అని పేర్కొన్నారు.ఈ ఘటనను దేశ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే కుట్రగా అభివర్ణించిన ఆయన, న్యాయ వ్యవస్థ స్వతంత్రతకు ఇది తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించారు. సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్‌పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజల మనసుల్లో విద్వేషాలను నింపుతున్న ఆర్‌ఎస్‌ఎస్ విష సంస్కృతి వల్లే ఈ విధమైన దాడులు జరుగుతున్నాయి. ఈ ధోరణిని దేశ ప్రజలు ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయం వచ్చిందని తెలిపారు.




# సింగరేణి భూమి కబ్జాకు వ్యతిరేకిస్తున్నాం

బెల్లంపల్లి(ఆకాంక్ష) : సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బెల్లంపల్లి బ్రాంచ్ సింగరేణి భూమి కబ్జాను తీవ్రంగా వ్యతిరేకించింది. బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ వెనుక సౌత్ కాస్కట్ గని భూమిని కబ్జా కాకుండా చూడాలని, మొత్తం భూమిని సింగరేణి స్వాధీనంలోకి తీసుకోవాలని ఏఐటీయూసీ స్థానిక నేతలు కోరుతూ మెమొరండం అందించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, 1928 నుండి బెల్లంపల్లిలో సింగరేణి బొగ్గు గనులు కొనసాగుతున్నాయని, పట్టణం అనేక బొగ్గు గనులు, కార్మిక బస్తీలతో నిండిన పూర్ణంగా వికసించిన ప్రాంతంగా వృద్ధి పొందిందని పేర్కొన్నారు. సౌత్ కాస్కట్ బొగ్గు గనికి అనుగుణంగా క్యాంటీన్, ఎస్‌ఎంపిసి ఆఫీస్, కోల్ శాంపిల్ ఆఫీస్, సివిల్ డిపార్ట్మెంట్, లాంప్ క్యాబిన్ కార్యాలయాలు కూడా ఉండేవని, కొన్ని భూభాగాలను భవనాలు, దేవాలయాలు కోసం సింగరేణి అధికారులు ఇచ్చారని గుర్తు చేశారు.పద్మశాలి భవనంలో ఖాళీ స్థలాలు ఉండటం ఉన్నప్పటికీ కాబట్టి కబ్జాలు చేయడం అన్యాయం అని స్పష్టం చేశారు. భూమిని కబ్జా చేసే ప్రయత్నాలను సింగరేణి యాజమాన్యం అడ్డుకోవాలని, గౌరవ సిఎండి సింగరేణి గారికి వాస్తవాలను తెలియజేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటియూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి తిరుపతి గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం, నాయకులు రత్నం ఐలన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సభ్యులు, భవనాల ముందు అక్రమ కట్టడాలను తొలగించమని మరియు సింగరేణి భూములను కబ్జా రోధక చర్యల ద్వారా రక్షించాలని ఘాటు సంకల్పం వ్యక్తం చేశారు.

# సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పారదర్శకతతో వ్యవహరించాలి

## - అదనపు కలెక్టర్ అరుణ శ్రీ సూచన







గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం - 2005 పై అవగాహన సమావేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సీ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ.. స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలి అని సూచించారు. సమాచార హక్కు చట్టం ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కును అందిస్తుంది. అధికారులు, సిబ్బంది జవాబుదారీ తనంతో పనిచేస్తూ కోరిన సమాచారాన్ని పారదర్శకంగా అందించాలన్నారు. అలాగే ప్రజలు అడిగే సమాచారాన్ని ఆలస్యం చేయకుండా సకాలంలో ఇవ్వడం ప్రభుత్వ పరిపాలనలో విశ్వసనీయతను పెంచుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛందంగా ప్రజలకు సమాచారం అందుబాటులో ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. రోడ్లు, భవనాల శాఖ జగిత్యాల డివిజన్ సూపరింటెండెంట్, ఆర్‌టిఐ రీసోర్స్ పర్సన్ కిషన్ ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి సమాచార హక్కు చట్టం -2005 లోని కీలక అంశాలను వివరించారు. పౌరులు కోరే సమాచారాన్ని నిర్దిష్ట కాలవ్యవధిలో అందించడం ప్రభుత్వ సిబ్బంది బాధ్యత. పారదర్శకతతో వ్యవహరించడం వల్ల ప్రజల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సెక్రటరీ ఉమా మహేశ్వర రావు, ఎ.సి.పి శ్రీ హరి, ఆర్.ఓ ఆంజనేయులు, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టీఎంసీ మౌనికతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాగృతి అంటేనే పోరాటాల జెండా... జాగృతి అంటేనే విప్లవాల జెండా

## - ఆడబిడ్డలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం - పేదింటి బిడ్డ పెళ్లికి తులం బంగారం ఇస్తామన్న హామీ కూడా అమలు కాలేదు - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత






హైదరాబాద్ (ఆకాంక్ష) : హైదరాబాద్ ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్‌కు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు రామ్ కోటి శుక్రవారం తెలంగాణ జాగృతిలో చేరారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో రామ్ కోటి తో పాటు సుమారు 350 మందికి పైగా జాగృతి లో చేరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... జాగృతి అనేది కేవలం ఒక సంస్థ కాదు, అది ఒక ఉద్యమం, ఒక పోరాట చిహ్నం అని తెలిపారు. జాగృతిలో చేరడం అంటే బతుకమ్మ ఆడినట్లు ఆనందం, ఐక్యతతో కూడినది. కానీ అదే సమయంలో పిడికిలెత్తి పోరాటం చేయాల్సిన బాధ్యత కూడా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు చేశారు. ఆడబిడ్డలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పి మోసం చేసినందుకు మనం కొట్లాడాలి. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అది బంద్ అయింది. ఆడబిడ్డల సాధన కోసం, మహిళల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే పేదింటి బిడ్డ పెళ్లికి తులం బంగారం ఇస్తామన్న హామీ కూడా అమలు కాలేదు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. బీసీ బిల్లు తెస్తామని మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించే సమయం వచ్చిందని అన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా, జాగృతి అంటేనే విప్లవాల జెండా. ఒక్కటి కాదు, అన్ని అంశాలపైన ప్రజల హక్కుల కోసం ఈ ప్రభుత్వంపై నిరంతర పోరాటం కొనసాగిద్దాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాగృతిలో చేరిన రామ్ కోటి మాట్లాడుతూ కవిత నాయకత్వంలో బీసీల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు.

# తడిగుడ్డతో గొంతు కోయడం కాంగ్రెస్ నైజం

## - బీసీలను నమ్మించి నట్టేట ముంచిన రేవంత్ ప్రభుత్వం


## - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





గోదావరిఖని (ఆకాంక్ష) : తడిగుడ్డతో గొంతు కోయడం, నమ్మించి నట్టేట నిలువునా ముంచడం కాంగ్రెస్ పార్టీ నైజమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిడ్డలతో ద్రోహం చేసిందని ఆయన ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరుకంటి చందర్ మాట్లాడుతూ...నాడు అధికారం కోసం బీసీ వాదాన్ని ఎత్తుకున్న కాంగ్రెస్, నేడు వారిని మోసం చేసి, అవిశ్వాసానికి పాల్పడిందని అన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల అంశంపై రేవంత్ ప్రభుత్వం మసిబూసి మారేడు కాయ చేసిందని, చివరకు బీసీ బిడ్డలను ముంచిందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల తరహాలోనే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందని మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ధి పొందాలని కుట్రలు పన్నిందని కానీ బీసీ సమాజం వాటిని గుర్తించి వెనక్కి తిప్పిందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి కేంద్రాన్ని ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉన్నా, సీఎం రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్కదారి పట్టించారని కోరుకంటి చందర్ ఆరోపించారు. తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకం ప్రారంభించారని, స్థానిక సంస్థల ఎన్నికలు ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు నిర్ణయం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని తెలిసీ, రేవంత్ ప్రభుత్వం రాజ్యాంగ పరిమితులను పట్టించుకోకుండా 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మోసం చేసిందని రాజ్యాంగ సవరణ లేకుండా అసెంబ్లీ తీర్మానాలు బలప్రదం కావని న్యాయవేత్తలు, మేధావులు చెప్పినా వినకుండా ఎన్నికల నోటిఫికేషన్ దాకా నాటకం ఆడిందని చందర్ అన్నారు. బీసీలకు నిజంగా మేలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి ఉంటే, ఢిల్లీలో పోరాడి పార్లమెంట్‌లో చట్టం చేయించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గోపు అయిలయ్య యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, బీఆర్ఎస్ నాయకులు బోడ్డు రవీందర్, కల్వచర్ల కృష్ణ వేణి, నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్, చల్లా రవీందర్ రెడ్డి, మేడి సదానందం, పిల్లి రమేష్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, బండారి ప్రవీన్, ఆర్శనపల్లి శ్రీనివాస్, యాసర్ల తిమోతి, వెంకటేష్, ముద్దాసాని సంధ్యా రెడ్డి, సాయి కుమార్ (చింటూ), కొడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, బచ్చాల రాములు, గుర్రం పద్మ, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండల సమైక్య కార్యాలయంలో వ్యక్తి దారుణ హత్య





రామగిరి, అక్టోబర్ 10 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటీనరీ కాలనీ సీటు%-%200 క్వార్టర్ నంబర్‌లో ఉన్న మండల సమైక్య (సేర్ఫ్)కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం దారుణ ఘటన చోటు చేసుకుంది. న్యూమరేడు పాక, యైటింక్లైయిన్ కాలనీకి చెందిన కోట చిరంజీవి (38) అనే వ్యక్తి అక్కడికక్కడే హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే, మండల సమైక్య కార్యాలయంలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న ఒక మహిళతో పరిచయం ఉన్న చిరంజీవి, ఆమెను కలుసుకునేందుకు కార్యాలయానికి వచ్చాడు. ఈ సమయంలో ఇద్దరి మధ్య ఏదో కారణంగా వాగ్వాదం జరిగింది. ఇదే సమయంలో ఆ మహిళ కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని చిరంజీవిపై దాడికి దిగారు. వారు వెంట తెచ్చుకున్న కత్తులు, ఇనుప రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో చిరంజీవి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు చిరంజీవి పోతన కాలనీలో మహదేవ మీ సేవా సెంటర్ నిర్వహిస్తున్నాడు. ఆయన భార్య కొంత కాలం క్రితం మరణించగా, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న మంథని సిఐ రాజు, రామగిరి ఎస్సై శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అకౌంటెంట్ మహిళతో పాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# క్రిష్ణవేణి హై స్కూల్‌లో విద్యార్థుల ప్రతిభ ఆవిష్కరణ



గోదావరిఖని,అక్టోబర్ 10(ఆకాంక్ష): గోదావరిఖని మార్కండేయ కాలనీలోని క్రిష్ణవేణి హై స్కూల్‌లో శుక్రవారం సాయంత్రం (స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నేర్చుకున్న అంశాలను వినూత్నంగా ప్రదర్శించారు. సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్, భాషా రంగాల్లో రూపొందించిన ప్రాజెక్టులతో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ & కరస్పాండెంట్ శ్రీమతి శ్రీ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు తమ విద్యా ప్రగతిని తల్లిదండ్రుల ముందుంచడం ఎంతో గొప్ప అవకాశం. ఈ విధమైన కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి, సృజనాత్మకతకు దోహదం చేస్తాయి," అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన మోడల్స్, ప్రాజెక్టులు చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ ఉత్సాహభరిత వాతావరణంలో మార్మోగింది. విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో %ూాజ% కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.







# ఓదెల మండలం పోత్కపల్లి హై స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు




ఓదెల,అక్టోబర్ 10 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రభుత్వ హై స్కూల్‌లో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన ఓదెల కోర్టు ఇంచార్జ్ జడ్జి డి. గణేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...విద్యార్థులు చిన్న వయసులోనే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చదువు మనిషికి విలువ, గౌరవం తీసుకువస్తుందని, నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణకర్తలని చెప్పారు. అలాగే విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, జీవితంలో క్రమశిక్షణతో ముందుకు సాగితేనే విజయాలు సాధించవచ్చని గణేష్ తెలిపారు. యువత చట్టాలను గౌరవించి, సమాజంలో న్యాయబద్ధమైన జీవన విధానం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్, ఉపాధ్యాయ బృందం, బార్ అసోసియేషన్ సభ్యులు ఆకారపు సరోత్తం రెడ్డి, అంబాల నర్సయ్య, డి. సారయ్య, ఏ. సత్యనారాయణ, టీ. లక్ష్మణ్, డి. సూర్యనారాయణ, వంగళ యుగేందరెడ్డి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. విద్యార్థులు జడ్జి గణేష్ ప్రసంగాన్ని ఆసక్తిగా విని చట్టాలపై వివిధ ప్రశ్నలు అడిగారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు చట్టాలపై అవగాహన సమాజాభివృద్ధికి పునాది అనే ప్రతిజ్ఞ చేశారు.



# ఓదెల మండలం కాల్వ శ్రీరాంపూర్‌లో నూతన అయ్యప్ప ఆలయానికి విగ్రహ కానుక

ఓదెల,అక్టోబర్ 10(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన అయ్యప్ప దేవాలయానికి మూలవిరాట్ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. సుమారు ఏడు లక్షల ఎనభై వేల రూపాయల వ్యయంతో సిద్ధమైన ఈ విగ్రహాన్ని ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన గొగురి



స్వప్న-వెంకటేశ్వర యాదవ్ దంపతులు, వారి కుమారులు క్రాంతి, మణిదీప్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్త మండలి కమిటీ సభ్యులు వీరగోని కృష్ణ, బండారి శ్రీనివాస్, పరుపాటి నరసింహారెడ్డి, మూల విజేందర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ నవంబర్ 5న జరగబోయే విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆలయ చరిత్రలో ఒక మహత్తర ఘట్టమని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి కృప ఎల్లప్పుడూ గొగురి కుటుంబ సభ్యులపై నిలిచి, వారి జీవితాల్లో శాంతి, సౌఖ్యం, అభివృద్ధి కలగాలని భక్తులు కోరుకున్నారు. ఆలయ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, ప్రతిష్ఠ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారని మండలి సభ్యులు తెలిపారు.



# రిటైర్ అయి రెండేండ్లు అయినా బెనిఫిట్స్ లేవు

## - సిఎం రేవంత్ సర్కార్‌పై ఎంపీ ఈటల ధ్వజం

హైదరాబాద్,అక్టోబర్ 10(ఆకాంక్ష) : ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొంది రెండేండ్లు అవుతున్నప్పటికీ కూడా, వారు బెనిఫిట్స్ పొందలేక పోతున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ దుస్థితికి సీఎం రేవంత్ రెడ్డినే కారణమని ఈటల రాజేందర్ విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగి రిటైర్మెంట్ పొందిన రోజు కారులో కూర్చోబెట్టి, రిటైర్మెంట్ డబ్బుల చెక్కును ఇచ్చి పంపాలని కేసీఆర్ అన్నాడు. ఈ విషయం మీ అందరికీ తెలుసు. కానీ ఈ కాంగ్రెస్ పాలనలో రెండేళ్లు అయినా, ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేకపోతున్నారు అని ఈటల రాజేందర్ గుర్తు చేశారు. కొద్ది మంది కమీషన్లు ఇచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తెచ్చుకుంటున్నరు. కొద్ది మందేమో కోర్టుకు పోయి తెచ్చుకుంటున్నరు. ఆ దుస్థితి ఏర్పడింది ఇవాళ. ఏమన్న అంటే రాష్ట్రం దివాళా తీసింది అని ప్రభుత్వం అంటుంది. నీవు అధికారంలోకి వచ్చినప్పుడు తెల్వదా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి. అనేక వేదికలపై మాట్లాడారు కదా..? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలవకుండానే హామీలు ఇచ్చారా..? ఆరు గ్యారెంటీలు గురించి ఇవాళ ఎవరు మాట్లాడతలేరు. హామీల గురించి ఎవరు మాట్లాడుతలేరు. మేనిఫెస్టో గురించి ఎవరు మాట్లాడుతలేరు. ఉన్నవాటిని అమలు చేయండని ప్రజలు అంటున్నరు. ఉన్న పెన్షన్లు సమయానికి ఇవ్వండి దండం పెడుతం అంటున్నరు. ఇది రాష్ట్రంలో నెలకొన్న దుస్థితి అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు.

# భగ్గుమన్న ఓరుగల్లు


**-బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే అగ్రవర్ణాల కుట్ర**
**-జీవో 9పై హైకోర్టు స్టే విధించినందుకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో**
**-రిజర్వేషన్లపై పిటిషన్ వేసిన రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం**
**-రెడ్డి కులస్తులంతా బీసీ వ్యతిరేకులే**
**-బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి పిటిషన్లు అధర్మం**
**-కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది**
**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్**






వరంగల్,అక్టోబర్ 10 (ఆకాంక్ష న్యూస్) : ఓరుగల్లు జిల్లా ఒక్కసారి భగ్గుమన్నది. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో భారీ సంఖ్యలో బీసీ లోకమంతా రోడ్లపైకి వచ్చి హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ కజంక్షన్ వద్ద రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జీవో 9 కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించిన రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్ బీసీ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్రం సిద్ధించినప్పటి నుంచి ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కింది నుంచి పై కోర్టుల వరకు వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదన్నారు. హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదే పదే ప్రశ్నించిందని, ఒకవేళ గవర్నర్ ఆమోదం కనుక బీసీ రిజర్వేషన్లకు ఉంటే రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ, బీసీ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ ఎందుకు బాధ్యత తీసుకోలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై బిజెపి గల్లీలో మాట..ఢిల్లీలో మాట వినిపిస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని బిజెపి నాయకులు పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఉంటే.. గవర్నర్ సానుకూలంగా నిర్ణయం తీసుకునే వారన్నారు. బీసీల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూనే..బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని మండిపడ్డారు. ఒక పార్టీపై ఇంకొక పార్టీ నిందలు వేసుకుంటూ బీసీలను బలి పశువులను చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే అగ్రవర్ణాలు చేసిన కుట్రలన్నారు. జీవో 9పై హైకోర్టు స్టే విధించినందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలంతా రోడ్లపైకి వచ్చి భారీ ఎత్తున రాస్తారోకో ధర్నా, కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లపై పిటిషన్ రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను బీసీ నాయకులు దగ్ధం చేశారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ...రెడ్డి కులస్తులంతా బీసీ వ్యతిరేకులేనని, బీసీ సమాజమంతా రెడ్డి కులస్తులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు, బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి పిటిషన్లు ఆధర్మమని, బీసీ రిజర్వేషన్లు ధర్మమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే రాష్ట్రపతి, గవర్నర్ ల వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులను అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. లేని యెడల భారతీయ జనతా పార్టీని తెలంగాణలో నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వంతో ఢిల్లీలో పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లను సాధించేవరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ హన్మకొండ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, గడ్డం భాస్కర్, పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, వైద్యం రాజగోపాల్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు దాడి మల్లయ్య యాదవ్, మాదం పద్మజదేవి, తమ్మేల శోభరాణి, తడక సుమన్ గౌడ్, పాండవుల సురేష్, వేముల మహేందర్ గౌడ్, తెల్ల సుగుణ, కిషోర్, తంగళ్లపల్లి అరుణ, రమేష్, బూర్గుల ప్రమోద, కామగాని మౌనిక గౌడ్, గొట్టే మహేందర్, కందికొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫొటో తొలగింపు



హన్మకొండ,అక్టోబర్ 10(ఆకాంక్ష న్యూస్): హనుమకొండ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్లో ఉన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు కార్యాలయంలో కల్వకుంట్ల కవిత ఫొటోను ఫ్లెక్సీ నుంచి తొలగించారు. ఇటీవల కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి కార్యాలయంలోని ఫ్లెక్సీపై కవిత ఫొటోను తొలగించడం చర్చనీయాంశంగా మారింది.

# బీపీఈడీ, డీపీఈడీ పరీక్షా ఫలితాల విడుదల

హైదరాబాద్,అక్టోబర్ 10 (ఆకాంక్ష) : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల (బీపీఈడీ, డీపీఈడీ) పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

# ఏడు వన్డే అండర్ 16 లీగ్ మ్యాచ్ లు ఆడి 16 వికెట్లు పడగొట్టిన హుస్సేన్



హైదరాబాద్,అక్టోబర్ 10(ఆకాంక్ష) : హుస్సేన్ సయీద్ (15 సంవత్సరాల వయస్సు) హైదరాబాద్ కు చెందిన వర్ధమాన క్రికెట్ స్టార్. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అయిన హుస్సేన్ ఇటీవల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఏడు వన్డే అండర్ 16 లీగ్ మ్యాచ్ లు ఆడి 16 వికెట్లు పడగొట్టాడు. తిరుమల క్రికెట్ క్లబ్ నుంచి ఆడుతూ తన జట్టు తరపున మొత్తం 99 పరుగులు చేశాడు.. నగరంలోని యువ క్రికెట్ ప్రేమికులు అతని ఆటతీరును ప్రశంసిస్తున్నారు. అందువల్ల అతను ఆల్ రౌండర్ అని పిలవబడటానికి అర్హుడు అని నెటిజన్ లో పేర్కొంటున్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో వేధింపుల కేసు నిందితుడి పునప్రవేశ ప్రయత్నాలు చర్చనీయాంశం

గోదావరిఖని,అక్టోబర్ 10 (ఆకాంక్ష): గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకప్పుడు పనిచేసిన సూపర్వైజర్‌పై సిబ్బందిని వేధింపులకు గురి చేసిన కేసు నమోదు కావడం తెలిసిందే. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఇప్పుడు అదే సూపర్వైజర్ మళ్లీ విధుల్లోకి చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడనే సమాచారం వెలుగులోకి రావడంతో ఆసుపత్రి వర్గాల్లో కలకలం రేగింది. వివరాల్లోకి వెళ్తే గతంలో సదరు సూపర్వైజర్ ప్రవర్తనతో విసిగిపోయిన ఒక మహిళా కార్మికురాలు తీవ్ర మానసిక వేదనకు గురై ఆసుపత్రి భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం ప్రయత్నం చేయగా తోటి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. బాధితురాలి ఫిర్యాదుతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆ సూపర్వైజర్‌పై కేసు నమోదు అయింది. కేసు నమోదైన తరువాత సదరు వ్యక్తిని విధుల నుంచి తప్పించగా, తాజాగా అతను తిరిగి ఉద్యోగంలోకి చేరేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రయత్నంలో రామగుండం ప్రాంతానికి చెందిన ఒక ముఖ్య ప్రజా ప్రతినిధి పేరుతో సిఫార్సులు పంపినట్లు, జిల్లా స్థాయి ఉన్నత అధికారి కూడా సహకరిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నట్లు జోరుగా ఆసుపత్రి వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ మెడికల్ అధికారి కూడా ఈ సూపర్వైజర్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఆ మెడికల్ అధికారి పాత్రపై ఆసుపత్రి సిబ్బంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వేధింపుల కేసులో నిందితుడికి ఇంత బలమైన మద్దతు ఎందుకు? ఈ సంబంధం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటి?" అనే ప్రశ్నలు ఉద్యోగుల మధ్య చర్చనీయాంశంగా మారాయి. దీని నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు. విచారణ జరిగితే పలు సంచలన అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఆసుపత్రి వర్గాల్లో వినిపిస్తోంది.

# అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థుల అస్వస్థతపై గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ ఆరా


అమరావతి, : అక్టోబర్ 10 : విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియకు ఆదేశం. గుంటూరు జిల్లా అన్నపర్రు బీసీ సంక్షేమ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ ఘటనపై ప్రసారమైన కథనాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి కందుల దుర్గేష్ స్పందించి వివరాలు ఆరా తీశారు. బీసీ బాలుర హాస్టల్ లో పదుల సంఖ్యలో విద్యార్థులకు అస్వస్థతకు గురవ్వడం బాధాకరమని పేర్కొన్నారు. వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించి వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని మంత్రి దుర్గేష్ ఆదేశించారు.

# మత ప్రచారం చేస్తున్న విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారి చర్య తీసుకోవాలి




వరంగల్,వర్ధన్నపేట,అక్టోబర్ 10(ఆకాంక్ష న్యూస్) : వర్ధన్నపేట మండల కేంద్రంలోని పుస్కోస్ ప్రైవేట్ పాఠశాలపై మండల మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు . పాఠశాలల్లో మత ప్రచారాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల పై ఇతర మత పుస్తకాలను బలవంతంగా రుద్దుతూ చర్చి లో పనిచేస్తున్న మత ప్రచారకులైన ఫాదర్స్ తో విద్యార్థులకు వాటిని నేర్పించేందుకు ప్రయత్నం చేస్తున్న పాఠశాలపై చర్య తీసుకొని ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని మహేందర్ రెడ్డి పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. లేదంటే ఆ పాఠశాల పై చర్య తీసుకునే విధంగా పై అధికారులకు తెలియజేసి పోరాటం చేస్తామని తెలిపారు.

# వరంగల్ మార్కెట్ ను సందర్శించిన కలెక్టరు సత్య శారదా దేవి





వరంగల్,అక్టోబర్ 10(ఆకాంక్ష న్యూస్): వరంగల్ మార్కెట్ ను సందర్శించిన కలెక్టర్ మార్కెట్ యాడ్ లను కలియ తిరుగుతూ స్వయంగా రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అపరాలు. పత్తి .మిర్చి . యాడ్సను.తిరగడం జరిగినది సీజన్ స్టార్ట్ అయినందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ అధికారులు తగిన ఏర్పాటు చేయాలని కలెక్టర్ గారు మార్కెట్ అధికారులను ఆదేశించడం జరిగినది ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ప్రతినిధులు గుమస్తా సంఘం ప్రధాన కార్యదర్శి సులుగం వేణుగోపాల్ హమాలి. దడువాయి కార్మికులు తదితరులు కలెక్టర్ గారి వెంట ఉన్నారు.

# సింగిల్ ఫేజ్ నుండి త్రీ ఫేజ్ మీటర్‌కు మార్చేందుకు కన్స్యూమర్ వద్ద లంచం డిమాండ్ చేసిన విద్యుత్ ఏఈ



హైదరాబాద్, అక్టోబర్ 10(ఆకాంక్ష న్యూస్) : రూ.15,000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు. హైదరాబాద్–లాలాగూడ పరిధిలో తాను చేపట్టిన విద్యుత్ కాంట్రాక్టుకు సంబంధించిన స్థలంలో, సింగిల్ ఫేజ్ నుండి త్రీ ఫేజ్ మీటర్లకు మార్చేందుకు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు కన్స్యూమర్ వద్ద లంచం డిమాండ్ చేసిన ఏఈ భూమిరెడ్డి సుధాకర్ రెడ్డి. బాధితుడి ఫిర్యాదు మేరకు రూ.15,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

# యూట్యూబ్ చూసి హత్య స్నేహితుడిని ముక్కలుగా నరికేశాడు!

- ఖమ్మంలో స్నేహితుడి దారుణ హత్య
- డబ్బు, బంగారం కోసమే ఈ ఘాతుకం
- యూట్యూబ్ చూసి హత్యకు ప్లాన్ చేసిన నిందితుడు
- తల, మొండెం వేరుచేసి పొదల్లో పడేసిన వైనం
- ముఖ్య నిందితుడితో పాటు మరో ఇద్దరి అరెస్ట్
- స్వలింగ సంపర్కమే పరిచయానికి కారణమని వెల్లడి




ఖమ్మం,అక్టోబర్ 10 (ఆకాంక్ష న్యూస్) :హత్య ఎలా చేయాలి? సాక్ష్యాలను ఎలా మాయం చేయాలి? అని యుూట్యూబ్ లో చూసి నేర్చుకున్న ఓ వ్యక్తి, మరో ఇద్దరితో కలిసి తన స్నేహితుడినే అత్యంత దారుణంగా హత్య చేశాడు. డబ్బు, బంగారం కోసం ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ కిరాతక హత్యకు సంబంధించిన వివరాలను ఖమ్మం ఏసీపీ తిరుపతిరెడ్డి గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు. కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు (40) హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి కొంతకాలం క్రితం ఖమ్మం గ్రంథాలయంలో ఏపీకి చెందిన పరిమి అశోక్‌తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం స్వలింగ సంపర్కానికి దారితీసింది. అడిగినప్పుడల్లా అశోక్‌కు వెంకటేశ్వర్లు డబ్బులు ఇస్తుండేవాడు. ఎం.ఫార్మసీ చదివిన అశోక్‌కు, స్థానిక ఆసుపత్రిలో పనిచేసే ఓ ఆయాతో వివాహేతర సంబంధం ఉంది. మరోవైపు, వ్యవసాయ పనుల సమయంలో బాలాపేటకు చెందిన పెంటి కృష్ణయ్యతో కూడా అశోక్‌కు పరిచయం ఉంది. ఈ ముగ్గురూ కలిసి వెంకటేశ్వర్లును హత్య చేసేందుకు పథకం వేశారు. వెంకటేశ్వర్లు వద్ద ఉన్న డబ్బు, బంగారం కాజేయాలనే దురుద్దేశంతోనే అశోక్ ఈ హత్యకు ప్లాన్ చేశాడు. హత్య ఎలా చేయాలి, శరీరాన్ని ఎలా ముక్కలు చేయాలో యూట్యూబ్ వీడియోలు చూసి తెలుసుకున్నాడు. పథకం ప్రకారం, గత నెల 15న వెంకటేశ్వర్లు ఖమ్మంలోని అశోక్ గదికి వచ్చి నిద్రపోయాడు. సెప్టెంబర్ 16వ తేదీ తెల్లవారుజామున, నిద్రలో ఉన్న వెంకటేశ్వర్లు గొంతును అశోక్ కత్తితో కోసి చంపేశాడు. అనంతరం, తల, మొండెం వేరు చేసి, మిగతా శరీర భాగాలను కూడా ముక్కలుగా నరికాడు. వాటిని ప్లాస్టిక్ కవర్లలో చుట్టి, దుప్పటిలో మూటకట్టి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి ప్రాంతంలో ఉన్న ముళ్ల పొదల్లో ఆ మూటను పడేశాడు. ఈ నెల 6వ తేదీన స్థానికులకు ఓ మనిషి పుర్రె, ఎముకలు కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. విచారణ చేపట్టిన పోలీసులు అవి వెంకటేశ్వర్లువేనని నిర్ధారించి, లోతుగా దర్యాప్తు చేయగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

# మత మార్పిడిని ప్రోత్సహిస్తున్న పుస్కోస్ విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి

-మా మతానికి సంబందించిన వారిచేతనే ప్రార్థనలు చేయించాము.
-పుస్కోస్ స్కూల్ (విద్యాసంస్థ) ప్రిన్సిపాల్.
-ఎటువంటి మతమార్పిడి పత్రం లేకున్నా క్రిష్టియనులు అవుతారా?
-విద్యాలయాలలో మతతత్వ బోధనలు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

(వరంగల్ /వర్దన్నపేట) అక్టోబర్ 10 (ఆకాంక్ష న్యూస్) :వర్దన్నపేట పట్టణ కేంద్రంలోని పుస్కోస్ విద్యాసంస్థ ఆగడాలు రోజురోజుకి మితిమీరి పోతున్నాయి. మొన్నటికి మొన్న 2వ తరగతి విద్యార్థిపై స్కూల్ ఉపాధ్యాయురాలు కట్టేతో దండించగా అమ్మాయి నోటీపళ్ళు విరిగిన సంఘటన నెలకొంది. ఈ సంఘటన మరువక ముందే మళ్ళీ వార్తల్లోకి ఎక్కింది ఈ విద్యాసంస్థ.శుక్రవారం రోజున పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుచే బలవంతపు మతతత్వ ప్రార్థనలు చేయించారని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయ్,విద్యాసంస్థలలో మాతతత్వ ప్రార్థనలు చేయించడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పాఠశాలపై సంబంధిత విద్యాధికారులు స్పందించి మత మార్పిడి చేయడానికి ప్రయత్నించిన వ్యక్తులపై మత మార్పిడికి సహకరిస్తున్న స్కూల్ యాజమాన్యం ఫై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అయినా ఒక మతానికి సంబందించిన ప్రార్థనలు చేయించాలంటే ఆ మతానికి సంబంధించిన ఆధారిత పత్రాలు ఉన్నవా? లేవా? అని చూడకుండా ప్రార్థనలు చేయించడమెంటని ఆశ్చర్యపోతున్నారు.విద్యాసంస్థలలో మాతతత్వ ప్రార్థనలు చేయడానికి విద్యాహక్కు చట్టంలో పొందుపరిచి ఉందా? అని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.

**పాఠశాల ప్రిన్సిపాల్ వివరణ**

పాఠశాలలో తలెత్తిన విషయమై ప్రిన్సిపాల్ ని వివరణ కోరగా,ప్రార్తనలు చేయించింది వాస్తవమే అని ఒప్పుకుందని,కానీ మా క్యాతేలిక్ మతానికి చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులచే మాత్రమే చేయించామని, మా పాఠశాల క్రిష్టియానిటికి సంబంధించిన ప్రభుత్వ అమోదిత విద్యాసంస్థ అని,ఈ పాఠశాలలో దేశంలోని ప్రతి ప్రభుత్వ కల్చరల్ ప్రోగ్రాంలు సైతం జరుపుతామని,అందులో మాతతత్వ బోధనలేమి ఉండవన్నారు.

**మండల ఎమ్ ఈ ఓ వివరణ**

పుస్కోస్ పాఠశాలలో మాతతత్వ ప్రార్థనలు చేయిస్తున్నారని నా దష్టికి రావడంతో వెంటనే స్పందించి పాఠశాలకి వెళ్లి స్కూల్ యాజమాన్యంని (ప్రిన్సిపాల్)ని జరిగిన విషయమెంటని ప్రశ్నించడంతో ప్రిన్సిపాల్ మా పాఠశాలలో ప్రార్థనలు చేయించింది వాస్తవమే అని, కానీ, 18 మంది విద్యార్థులకి, మిగతా కొందరు ఉపాధ్యాయులు మాత్రమే చేశారని, వారు మా క్యాతేలిక్ మతానికి చెందిన వారుగా తెలిపారన్నారు. వారు తెలిపిన వివరణ, సోషల్ మీడియాలో తెలిసిన విషయాన్ని పరిగణలోకి తీయనుకోని సంబందిత అధికారులకి తెలియజేబోతున్నట్లు,తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సైతం తప్పు జరిగింది. ఇంకోసారి ఇలాంటి కార్యక్రమాలు పునరావృతం చేయమని రాత పూర్వకంగా అంగీకరించినట్లు తెలిపారు.



# డాక్టర్ సీటు సాధించిన పోలీస్ పిల్లలను అభినందించిన వరంగల్ సీపీ

వరంగల్ పోలీస్ కమిషనరేట్,అక్టోబర్ 10(ఆకాంక్ష న్యూస్): యం.బి.బి.ఎస్ లో సీటు సాధించిన పోలీస్ పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభినందించారు. కొద్ది రోజుల క్రితం యం.బి.బి.ఎస్ మొదట విడత కౌన్సిలింగ్లో సెంట్రల్ జోన్ షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, హెూంగార్డ్ బాలకిషన్ కుమారుడు ముప్పా చందు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు, మరో హెూం గార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని, తమ పిల్లలు యం.బి.బి.ఎస్ సీటు సాధించడంలో కృషి చేసిన తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అడిషనల్ డీసీపీ లు శ్రీనివాస్, ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య, ఆర్.ఐ చంద్రశేఖర్ తో హెూంగార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో బూజు పట్టిన లడ్డూల అమ్మకం

వేములవాడ,అక్టోబర్ 10 (ఆకాంక్ష న్యూస్): తేమ ఆరకపోవడంతో బూజు పట్టిన లడ్డూ.. లడ్డూ తీసుకొచ్చే ట్రేల నుంచి దుర్వాసన పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని ఇలా అమ్మడంపై భక్తుల ఆగ్రహం.

# పొట్టిగా ఉన్నాడని బావను చంపిన బావమరిది

## - గుంటూరులో పెళ్ళైన 10 రోజులకే వరుడి హత్య



ఆంధ్రప్రదేశ్,గుంటూరు,అక్టోబర్ 10(ఆకాంక్ష న్యూస్): బాపట్ల జిల్లా వేమూరు మండలం ఏడవురు గ్రామానికి చెందిన కుర్రా గణేష్‌కు, దూరపు బంధువులైన తెనాలికి చెందిన కీర్తి అంజనీ దేవి అనే యువతితో పెళ్లి సంబంధం కోసం వెళ్లిన కుటుంబసభ్యులు కుర్రా గణేష్ పొట్టిగా ఉన్నాడని పెళ్లికి నిరాకరించిన యువతి తల్లిదండ్రులు.. కానీ మొదటి చూపులోనే ఒకరినొకరు ఇష్టపడ్డ కుర్రా గణేష్, కీర్తి అంజనీ దేవి ఒకరి నెంబర్లు ఒకరు మార్చుకొని, రోజు ఫోన్ మాట్లాడుకుంటూ దగ్గరైన వీరిద్దరూ.. పెద్దలు ఒప్పుకోవడం లేదని పారిపోయి 10 రోజుల క్రితం అమరావతి గుడిలో పెళ్లి చేసుకున్న ఈ జంట పొట్టిగా ఉన్నాడని, తన చెల్లికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకున్నాడని గణేష్ అంతు చూస్తానని వార్నింగ్ ఇచ్చిన యువతి సోదరుడు దుర్గారావు.. తనకు యువతి కుటుంబసభ్యులతో ప్రాణహాని ఉందని నల్లపాడు పోలీసులను ఆశ్రయించిన గణేష్ పెళ్లి గుడిలో చేసుకున్నానని, రిసెప్షన్ గ్రాండ్‌గా చేసుకోవాలని బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకెళు న్న బావ గణేష్‌ను, నడిరోడ్డుపై కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపిన బావమరిది దుర్గారావు దుర్గారావును అతని స్నేహితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. విచారణలో బావ పొట్టిగా ఉన్నాడని, తన చెల్లికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకున్నాడని అందుకే చంపానని ఒప్పుకున్న అప్పారావు.

# ఆరోగ్యం

## బెల్లం,పచ్చి పసుపుతో శరీరంలో కొత్త శక్తి..ఈ విషయం తెలిస్తే అస్సలు ఆగరు



మిగతా సీజన్ లతో పోలిస్తే చలికాలంలో ఎక్కువ వ్యాధులు వచ్చే అవకాశముంటది కాబట్టి ఈ సీజన్ లో ఆరోగ్యం గురించి ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఈ సీజన్ లో వచ్చే అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. శీతాకాలంలో సూపర్ ఫుడ్ గా పరిగణించేవాటిలో పచ్చి పసుపు, బెల్లం కూడా ఉ ంటాయి. ఉదయాన్నే పచ్చి పసుపు, బెల్లం తింటే మన శరీరానికి బోలెడు ప్రయోజనాలు లభిస్తాయి. ఈ రెండు కలిపి శరీరాన్ని వెచ్చగా ఉంచడంతోపాటు లోపలి నుంచి పోషణను అందిస్తాయి.

ఎలా తినాలి పచ్చి పసుపు, బెల్లం ఆహారంలో చేర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. పచ్చి పసుపు,బెల్లం రెండింటిని కలిపి టీ తయారు చేసుకోవచ్చు, పెరుగుతో తినవచ్చు. ఈ రెండింటిని నీళ్లలో వేసి మరిగించి కూడా తాగవచ్చు.

తినడం వల్ల వచ్చే ప్రయోజనాలివే రక్తం శుద్ధి రక్తాన్ని శుద్ధి చేయడంలో బెల్లం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్ ని తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. పచ్చి పసుపు రక్తం సన్నబడటానికి కూడా సహాయపడుతుంది..ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక వ్యవస్థబలోపేతం పచ్చి పసుపులో ఉండే కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఇది జలుబు, దగ్గు, ఫ్లూ మొదలైన వ్యాధులతో పోరాడటంలో సహాయపడుతుంది. బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి,ఇది శరీరాన్ని వ్యాధుల నుండి కాపాడుతుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యం పచ్చి పసుపు, బెల్లం రెండూ జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. పచ్చి పసుపు జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది, ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. బెల్లం జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

## కనుమ స్పెషల్ నాటుకోడి పులుసు..

**కనుమ రోజు చాలా మంది విందు భోజనం చేస్తుంటారు. మాంసాహారంతో ఇంటికి వచ్చిన అతిథులను విందు ఇస్తారు. కనుమ రోజు చేసుకునే వంటల్లో ముఖ్యంగా నాన్ వెజ్ వంటలు ప్రత్యేకం. అందులో ముఖ్యమైనది నాటుకోడి పులుసు. కనుమ రోజున నాటుకోడి పుసును చేసుకొని తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి కూడా ఈ నాటుకోడి పులుసు చాలా మంచిది. ఇంతకీ ఈ నాటుకోడి పులుసు ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? కనుమ స్పెషల్‌గా దీనిని ఎలా చేసుకోవాలి అనేది ఈ స్టోరీలో చెప్పాము. పూర్తిగా చదవండి.**



నాటుకోడి పులుసు కావాల్సిన పదార్థాలు: నాటుకోడి – 1 కిలో మిరియాల పొడి – 1 టేబుల్ స్పూన్ కారం పొడి – 1 టేబుల్ స్పూన్ కొత్తిమీర తాలూకు – 1 టేబుల్ స్పూన్ కరివేపాకు – కొద్దిగా ఉల్లిపాయ – 2 తోటకూర – కొద్దిగా పసుపు – 1/2 టీస్పూన్ అల్లం – చిన్న ముక్క వెల్లుల్లి – 5 రేబలు దోసకాయ – 1 నిమ్మకాయ – 1 కొబ్బరి తురుము – 1/2 కప్ నూనె – 2 టేబుల్ స్పూన్లు ఉప్పు – రుచికి తగినంత నాటుకోడి పులుసు తయారీ విధానం: ముందుగా కిలో నాటుకోడిని శుభ్రంగా కడిగి, చిన్న ముక్కలుగా కోసుకొని పక్కన పెట్టుకోవాలి. ఆ తరువాత పాత్రలో నూనె పోసుకోవాలి. నూనె వేడయ్యాక అందులో అందులో అల్లం, వెల్లుల్లి రెబ్బలు వేసుకోవాలి. ఆ అల్లం, వెల్లుల్లి రెబ్బలు లేత గోధుమ రంగులోకి వచ్చేంత వరకు వేయించుకోవాలి. అలాగే తరువాత ఉల్లిపాయ ముక్కలు వేసుకొని అవి కూడా లేత బంగారు రంగులోకి వచ్చేంత వరకు బాగా వేయించుకోవాలి. అలాగే అందులోని కరివేపాకులు, కొత్తిమీర వేసుకొని వేయించుకోవాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో కట్ చేసుకొని పెట్టుకున్న నాటుకోడి ముక్కలను వేసుకోవాలి. వాటిని బాగా వేయించుకోవాలి. అందులో పసుపు, మిరియాల పొడి, కారం వేసుకొని అవి మొత్తం ముక్కలకు సరిగ్గా కలిసే విధంగా కలుపుకోవాలి. అలాగే అందులో కొంచెం నీరుపోసుకొని బాగా కలుపుకొని ఉడికించుకోవాలి. కూర మృదువుగా అయ్యాక మూత తీసి అందులో కొబ్బరి తురుము వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత రుచికి తగినంత ఉప్పు వేసుకోని బాగా కలుపుకోవాలి. చివరగా తోటకూర, దోసకాయ ముక్కలు వేసుకొని కొద్దిసేపు ఉ డికించుకోవాలి. ఆ తరువాత నిమ్మరసం పిండుకొని.. ఒక్క నిమిషం ఉడికించుకొని సర్వ్ చేసుకుంటే కనుక ప్రత్యేకమైన నాటుకోడి పులుసు సిద్ధమైనట్లే.

## బెంగాలీ స్పెషల్ 'లిక్కర్ ఛాయ్'



బెంగాలీ ప్రజలు పొద్దుపొద్దునే లిక్కర్ ఛాయ్ తాగుతుంటారు. కొంతమంది దీనిని బ్లాక్ టీ అని కూడా పిలుస్తారు. ఈ టీ ఆరోగ్యానికి కూడా చాలామేలు చేస్తుందని చెబుతారు. పొద్దున్నే అరకప్పు ఈ టీ తాగితే మత్తు వదిలిపోతుందని.. రీఫ్రెష్ అయిపోతారని బెంగాలీలు అంటుంటారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఈ ఛాయ్ తాగుతుంటే ఆ మజా మాటల్లో వర్ణించలేని టేస్ట్ ఉంటుందంటారు. మరీ బెంగాలీలు అమితంగా ఇష్టపడే లిక్కర్ ఛాయ్ ని మీరు కూడా మీ ఇంట్లో ఎలా చేసుకోవాలో ఇక్కడ చూడండి.

లిక్కర్ టీ తయారీకి కావాల్సిన పదార్థాలు –1 ఇంచు అల్లం –పావు టీ స్పూన్ మిరియాలు –3 టేబుల్ స్పూన్ల చక్కెర –1 టీస్పూన్ టీ పొడర్ –2 బిర్యానీ ఆకులు

లిక్కర్ టీ తయారీ విధానం –లిక్కర్ టీ కోసం 300 గ్రాముల నీళ్లు బాగా మరిగించి అందులో పంచదార వేసి నీళ్లను తెర్లకాగనివ్వాలి. –పంచదార కరిగి నీళ్లు తెర్లుతున్నప్పుడు అందులో బిర్యానీ ఆకులు, కచ్చాపచ్చాగా దంచిన అల్లం, కచ్చాపచ్చాగా దంచిన మిరియాలు వేసి హై ఫ్లేమ్ మీద పొంగనివ్వాలి. –నీళ్లు రంగు మారిన తర్వాత అందులో టీ పొడర్ వేసి హై ఫ్లేమ్ మీద ఒక నిమిషం మరిగించి స్టవ్ ఆఫ్ చేసేయండి. –ఈ టీనిని వడకట్టుకొని గ్లాస్ లో పోసుకుంటే తాగడానికి టేస్టీ లిక్కర్ టీ రెడీ.

## ముంబై ఫేమస్ వడాపావ్

**వడాపావ్ అంటే చాలా మందికి తెలిసే ఉంటుంది. ముంబైలో అత్యంత ప్రసిద్ధి చెందిన ఈ స్ట్రీట్ వంటకాన్ని ఇష్టపడని వారంటూ ఎవరూ ఉండరు. పెద్ద పెద్ద హీరోలు సైతం ముంబైకి వెళ్ళినప్పుడు దీనిని ఎంత ఇష్టంగా తింటూ ఉంటారు. ఇది చాలా అద్భుతమైన రుచితో ఉంటుంది. అలాగే దీనిని చేసుకోవడం కూడా చాలా సులభం. ముంబై స్టైల్‌లో ఈ వడాపావ్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**



వడాపావ్ తయారు చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు బంగాళాదుంపలు శనగపిండి పసుపు ఎండు మిరపకాయలు కొత్తిమీర రుచికి సరిపడా ఉప్పు నూనె పావ్ బన్స్

వడాపావ్ తయారీ విధానం ఈ వడాపావ్ తయారు చేసుకోవడానికి ముందుగా బంగాళాదుంపలను బాగా ఉ డికించుకోవాలి. అలాగే వాటిని మెత్తగా చేసుకొని పెట్టుకోవాలి. మెత్తగా చేసుకున్న బంగాళాదుంపలు పసుపు, ఎండు మిరపకాయలు, కొత్తిమీర, రుచికి సరిపడా ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఒక బౌల్ తీసుకొని అందులో శనగ పిండిని తీసుకోవాలి. అందులో కొద్దిగా నీరు కలుపుకొని పిండి మాదిరిగా చేసుకోవాలి. ఆ తరువాత బంగాళాదుంప మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఆ ఉండలను వేడి ఫ్రై చేయడానికి నూనె వేడి చేసుకోవాలి. నూనె వేడయ్యాక అందులో బంగాళాదుంప ఉండలను శనగ పిండిలో ముంచుకొని నూనెలో వేయించుకోవాలి. అలా అన్ని ఉండలను వేయించుకున్నాకా.. పావ్ బన్ను తీసుకోవాలి. ఆ బన్నును సగానికి చీల్చుకోవాలి. సగం చీల్చిన తరువాత అందులో బంగాళాదుంప వడను బన్ను మధ్యలో పెట్టుకోవాలి. ఆ తరువాత దానిపై కొత్తిమీర చట్నీ, ఇతర మసాలా సాంబార్‌ను పోసుకోవాలి. అంతే ముంబైలో ఎంతో ఫేమస్ అయిన వడాపావ్ సిద్ధమైనట్లే. దీనిని మీ ఇంట్లోనే ఓసారి ట్రై చేసి రుచి చూడండి. అద్భుతంగా ఉంటుంది అంతే.

## ఓట్స్ పకోడీ ఎప్పుడైనా తిన్నారా?



**ఓట్స్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అయితే మీరు ఎప్పుడైనా ఓట్స్ తో చేసిన పకోడీ తిన్నారా? తినకపోయినట్లయితే ఓసారి టేస్ట్ చేయాల్సిందే. రుచి అద్భుతంగా ఉంటుంది. ముఖ్యంగా చలికాలంలో ఓట్స్ పకోడీ చేసుకొని తింటే వేడి వేడిగా శరీరంలో కొత్త శక్తి వస్తుంది. ఓట్స్ తో పకోడీ చేయడం చాలా చాలా ఈజీ. ఓట్స్ తో పకోడీ తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.**

ఇన్ స్టంట్ ఓట్స్ పకోడి తయారీకి కావాల్సిన పదార్థాలు –1కప్పు ఓట్స్ –పావు కప్పు బియ్యం పిండి –పావు కప్పు శెనగ పిండి –1 పచ్చిమిర్చి –1 టీస్పూన్ కారం –1/4 టీస్పూన్ పసుపు –1/2 టీస్పూన్ గరం మసాలా పొడర్ –2 ఉల్లిపాయలు –అల్లం వెల్లుల్లి పేస్ట్ –ఉప్పు –కరివేపాకు –కొత్తిమీర –జీడిపప్పు

ఓట్స్ పకోడి తయారీ విధానం –ఓ బౌల్ లో 1కప్పు ఓట్స్ వేసి అందులో కొంచెం నీళ్లు పోసి తడిపి పక్కనపెట్టుకోండి. –రెండు నిమిషాల తర్వాత అందులో బియ్యపు పిండి, శెనగ పిండి, పచ్చిమిర్చి ముక్కలు, కట్ చేసిన కరివేపాకు, కొత్తిమీర తరుగు, ఉ ప్పు, కారం, పసుపు, గరం మసాలా పౌడర్, అల్లం వెల్లుల్లి పేస్ట్,ఉల్లిపాయ చీలికలు వేసి బాగా కలుపుకోండి. –కొంచెం కొంచెం నీళ్లు చల్లుకుంటూ పకోడి పిండిలా కొంచెం గట్టిగానే కలుపుకోండి. అందులోనే కొన్ని జీడిపప్పులు కూడా వేసుకోండి. –ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేడిన తర్వాత అందులో పకోడీలా పిండిని వేసుకోండి. ఉడికిన తర్వాత వాటిని ఓ ప్లేట్ లోకి తీసుకొని సర్వ్ చేసుకోవడమే.

# 60 మందికి యువతీ యువకులకు ఉపాధి






వరంగల్/వర్ధన్నపేట మండలం/అక్టోబర్ 10(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని యువ పరివర్తన్ ఆధ్వర్యంలో యువతీ యువకులకు ఉపాధి అవకాశం కల్పించాలని మంచి ఆలోచనతో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 200 వందలమంది యువతి యువకులు పాల్గొనగా 60 మంది యువతి యువకులకు వివిధ కంపెనీలల్లో ఉద్యోగ అవకాశాలను అందించడం జరిగింది ఇలాంటి అవకాశాలు ఇందు ముందు ముందు మరిన్ని అవకాశాలు కల్పించాలనిక యువ పరివర్తన అకాడమీ వారికి వివిధ గ్రామాల నుండి వచ్చిన యువతీ యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

# హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ తృతీయ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయం

### –ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్



గుడివాడ, (ఆకాంక్ష న్యూస్) : హెచ్డిఎఫ్ సి బ్యాంక్ ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు బ్యాంకులో లాకర్ల సౌకర్యం కల్పించి, ఖాతాదారులకు తక్కువ ధరకు రుణాలు అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక సత్యనారాయణ పురంలోని కిన్నెర కాంప్లెక్స్ లోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ తృతీయ వార్షికోత్సం కేకును ఐఎంఏ అధ్యక్షులు మాగంటి శ్రీనివాస్ కట్ చేసి ఖాతాదారులకు పంపిణీ చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ బ్యాంక్ అయిన హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఎక్కువ మంది ఖాతాదారులకు తక్కువ ధరకు రుణాలు మంజూరు చేస్తుందన్నారు. బ్యాంక్ గుడివాడలో 2వ బ్రాంచ్ 3వ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గుడ్లవల్లేటిమోహన్ కుమార్ ఖాతాదారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

### –ఏపీఎస్ఎస్డిసి ద్వారా మూడు ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాలు



గుడివాడ, (ఆకాంక్ష న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో, కృష్ణా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉచిత నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణలు జిల్లా పరిధిలోని మూడు ప్రధాన స్కిల్ హబ్ కేంద్రాలలో నిర్వహించబడుతున్నాయి. గన్నవరం లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లో మూడు నెలలపాటు ఆఫీస్ అసిస్టెంట్ (ఎమ్మెస్ ఆఫీస్ & టైపింగ్) కోర్సు ప్రారంభించబడింది. ఈ కోర్సుకు 10వ తరగతి లేదా అంతకంటే పై స్థాయి విద్యార్హత కలిగిన వారు 35 సంవత్సరాల వయస్సు లోపు వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి గల వారు https://tinyurl.com/skillhubgannavaram లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. వివరాలకు 9494005725 నంబర్ కు కాల్ చేసి సంప్రదించవచ్చు. గుడివాడ లోని కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ లో రెండు నెలలపాటు ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్ కోర్సు నిర్వహించబడుతోంది. ఈ శిక్షణకు 10 వ తరగతి లేదా పై స్థాయి విద్యార్హత కలిగిన, 16 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులు. నమోదు కోసం https://tinyurl.com/skillhubgudivada లింక్‌ని వినియోగించవచ్చు. మరిన్ని వివరాల కోసం 9848819682, 9666654641 నంబర్ల కు కాల్ చేసి సంప్రదించవచ్చు. మచిలీపట్నం ప్రభుత్వ ఐటీఐ లో మూడు నెలలపాటు జూనియర్ డిజైనర్ – సి ఏడి కోర్సు ప్రారంభించబడింది. ఈ శిక్షణకు ఇంటర్ లేదా అంతకంటే పై స్థాయి విద్యార్హత కలిగిన, 16 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులు. నమోదు కోసం https://tinyurl.com/skillhubmachilipatnam లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. వివరాల కోసం 9966489796 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చు. ప్రతి శిక్షణా కేంద్రంలో ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా శిక్షణ అందించబడుతుంది. శిక్షణ అనంతరం ఉపాధి మార్గదర్శనం మరియు సర్టిఫికేట్ లభిస్తాయి. శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాల కల్పనకు సహకారం అందించబడుతుంది. కృష్ణా జిల్లాలోని యువత ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తు అభివృద్ధికి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి,. పి. నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం


### - సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 1098,100,112, మరియు 181 - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్




బాపట్ల, (ఆకాంక్ష న్యూస్): అక్టోబర్ 10 : బాల్య వివాహ రహిత బాపట్ల జిల్లా దిశగా మనం కలిసికట్టుగా పనిచేదాంని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ సంయుక్తంగా తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ చే ముద్రించిన ఆపండి, బాల్యవివాహాలు – చట్ట రీత్య నేరం మరియు ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ మరియు యం పి సంయుక్తంగా అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ను బాల్యవివాహ రహిత జిల్లా దిశగా మనం అందరక కలిసికట్టుగా పనిచేదాంని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలో 6 వ తరగతి నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థులకు సమాజం లో బాలికల పై జరుగుతున్న అత్యాచారలు, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం వంటి ఆంశాల పై నిర్వహించిన వ్యాసరక్షణ పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు మొదటి ప్రైజ్ రూ.5 వేలు, రెండోవ ప్రైజ్ రూ.3 వేలు, మూడవ ప్రైజ్ రూ.2 వేలు నగదు తో పాటు ప్రశంసా పత్రాలను నగదు తో పాటు ప్రంశాస పాత్రలను యం పి.తెన్నేటి కృష్ణ ప్రసాద్,జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ విద్యార్థుల కు అందజేశారు. డి ఆర్ ఓ మరియు ఇంచార్జి జె సి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ విజయమ్మ,జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ పి డి.రాధమాదవి, గుంటూరు, ప్రకాశం జిల్లాల జడ్పీ సి ఈ ఓ లు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు లో అర్బన్ హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పల్నాడు జిల్లా, (ఆకాంక్ష న్యూస్) :అక్టోబర్ 10 : నరసరావుపేట మండలం, ఉప్పలపాడు లో అర్బన్ హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, మరియు నరసరావుపేట శాసనసభ్యులు సభ్యులు చదలవాడ అరవింద్ బాబు. అర్బన్ కాలనీలో ఉన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా కొందరు రహదారులు బాగాలేదని, కాలనీ మురుగు కాలవలు బాగు చేయించాలని, కొత్త కాలువలు వేయించాలని, పరిష్కరించి, కొత్త విద్యుత్తు లైన్లను వేయించాలని జిల్లా కలెక్టర్ ను, స్థానిక శాసన సభ్యులకు తేలిపారు. స్థానికుల సమస్యలను విన్న జిల్లా కలెక్టర్ వెంటనే తహసిల్దార్ ను, పంచాయతీ వారిని, ఎలక్ట్రికల్ సిబ్బందిని సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com